# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-23005700; ఫాక్స్ : 011-23005787

## బీజేపి జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ ముఖ్తర్ అబ్బాస్ నక్వి గారి పత్రికా ప్రకటన

**క్రొత్త ఢిల్లీ, డిసెంబరు** 13, 2013: భారత ఉక్కు మనిషిగా ప్రసిద్ధి చెందిన సర్దార్ పటేల్ గారి సంవత్సరీకం సందర్భంగా జరిగే **"సమైక్య పరుగు"** లో బీజేపి పాల్గొంటుందని, ఆ సందర్భంగా డిసెంబరు 15 నాడు దేశ గౌరవం, సుపరిపాలనలపై ప్రమాణ స్వీకారం చేస్తుందని, భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు, పార్టీ కేంద్ర కార్యాచరణ సమన్వయకర్త అయిన శ్రీ ముఖ్తర్ అబ్బాస్ నక్వి చెప్పారు.

బీజేపి ప్రధాన మంత్రిత్వ అభ్యర్థి, గుజరాత్ ముఖ్య మంత్రి అయిన శ్రీ నరేంద్ర మోడీ గారు చెప్పినట్టు ప్రపంచంలోనే ఎత్తైన సర్దార్ పటేల్ గారి విగ్రహాన్ని కట్టేందుకు కావలసిన ఇనుము, మట్టి సేకరించే ముందు, సామాజిక, సాంస్కృతిక, మత, క్రీడా, కళా రంగాల నుండి వచ్చే ప్రముఖులు పాల్గొనే **"సమైక్య పరుగు"** ను దేశవ్యాప్తంగా నిర్వహించాలని, శ్రీ నక్వి గారు తెలిపారు. ఈ పరుగుకు నిర్ణయించిన పొడవు, ఆయా ప్రాంతల్లో రెండు కి.మీ.లుగా నిర్ణయించడం జరిగింది.

సీనియర్ జాతీయ నాయకులు, ముఖ్య మంత్రులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, యునిట్ కార్యకర్తలు, ఎం.పి. లు, రాష్ట్ర చట్టసభల సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు ఈ **"సమైక్య పరుగు"** లో, ఇనుము, **మట్టి సేకరించే కార్యక్రమంలో** పాల్గొంటారు, అని శ్రీ నక్వి గారు అన్నారు. ఈ "దేశ చిహ్నాన్ని" దేశంలోని అందరు ప్రజలు, పల్లెల మద్దతుతో నిర్మించాలని, దానిని ఒక గోప్పతన్నాన్ని చాటే, ప్రభావితం చేసే స్థలంగా తీర్చిదిద్దాలని ఆశిస్తున్నాము.

ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ పటేల్ గారి ప్రపంచంలోనే అతి పెద్ద విగ్రహాన్ని గుజరాత్ లోని సర్దార్ సరోవర్ డాం ప్రాంగణంలో కడతారని శ్రీ నక్విగారు చెప్పారు. ఇది అమెరికాలోని లిబర్టీ విగ్రహం కంటే రెండింతల ఎత్తు ఉంటుంది. దేశంలోని 565 రాచరిక వ్యవస్థలను ఆయన మన దేశంలో కలిపారు. అందుకని దానికి **'సమైక్య విగ్రహం'** అని పేరు పెట్టాము. ఇది గుజరాత్ ముఖ్యమంత్రి, మన భవిష్య ప్రధాని, శ్రీ నరేంద్ర మోడీ గారు కలగన్న నిర్మాణం. పటేల్ గారి ఔన్నత్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ విగ్రహం యొక్క ఎత్తును 182 మీటర్లు లేక 600 అడుగులు లేక 60 అంతస్తుల భవనం ఎత్తు ఉండాలని నిర్ణయించారు, దీనితో పోలిస్తే లిబర్టీ విగ్రహం యొక్క ఎత్తు 93 మీటర్లు.

ఈ ఆదర్శాన్ని మూలంగా చేసుకొని దేశ సమైక్యతకు పాటుపడే మార్గంలో, శ్రీ నరేంద్ర మోడీ గారి తరపున దేశంలోని అన్నీ గ్రామాల సర్పంచిలకు ఉత్తరాలను పంపడం జరిగింది. సర్దార్ వల్లభభాయి పటేల్ జాతీయ సమైక్యతా ట్రస్టు ఈ అంశంపై వ్యాసరచన, ఉపన్యాస, రంగుల పోటీలను స్కూళ్ళలోనూ, జిల్లాలలో ప్రజా గాయకుల మధ్య పోటీలను నిర్వహిస్తుంది, వాటిలో శ్రీ నరేంద్ర మోడీ గారు సర్దార్ పటేల్ విషయంలో చేపట్టిన కార్యక్రమాన్ని, పటేల్ గారి జీవిత కధనాన్ని, సమైక్యత, సుపరిపాలన అనే విషయాలకు ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుంది.

ఈ ప్రచారంలో భాగంగా ఒక సంతకాల పట్టీని తయారు చేశాము, దానిపై పట్టణాల్లో, గ్రామాల్లో ఉన్న ప్రజల సంతకాలను తీసుకొంటాము, దాని ద్వారా దేశంలోని కోట్లాది ప్రజలకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంతృప్తి దొరుకుతుంది. జనవరి 16 నుండి 26 వరకు అన్నీ గ్రామాల నుండి మట్టిని, రైతులు వాడే పరికారాల నుండి ఇనుమును, గ్రామ సర్పంచి గారి ఫోటోను గౌరవప్రదంగా సేకరిస్తాము.

ఇనుమును సేకరించే కార్యక్రమానికి జాతీయ నిర్వహణాధికారిగా వ్యవహరిస్తున్న శ్రీ ఓం ప్రకాష్ ధన్కాడ్ మాట్లాడుతూ వారి బృందాలు దేశంలోని ప్రతి గ్రామానికి వెళతాయని చెప్పాడు. గ్రామస్తులు ఇనుము ముక్కలను, మట్టిని ఆట పాటల మధ్య ఊరి నుండి సాగనంపుతారు. ఆ వస్తువులను సేకరించడంలో భాగంగా వాటిని సర్దార్ వల్లభభాయి పటేల్ జాతీయ సమైక్యతా ట్రస్టు తరపున పనిచేసే జిల్లా కమిటీలకు చేరుస్తారు.

అలా గ్రామాల నుండి జిల్లా కమిటీలకు చేర్చిన వస్తువులను, గుజరాత్ నుండి వచ్చే వాహనాలు వాటిని గౌరవ ప్రదంగా సేకరిస్తాయి, ఆ సందర్భంలో వేలాది మందితో వాటిని సాగనంపాలి.

ఈ ప్రచారం యొక్క పూర్తి వివరాలను ఉచిత టెలిఫోను నం: 18002333110 ద్వారాగానీ లేక www.runforunity.com and www.statueofunity.in అనే వెబ్ సైట్ల ద్వారాగానీ పొందవచ్చని శ్రీ ధన్కాడ్ గారు తెలిపారు. శ్రీ నరేంద్ర మోడీ గారి ఈ కలను నిజం చేసే యత్నంలో పాల్గొనాలనుకొనే వారు ఈ టెలిఫోను నం. కు ఫోను చేయండి: 08000980009.

పార్టీ సీనియర్ నాయకులు శ్రీ లాల్ కృష్ణ అద్వాని గారు అహ్మదాబాదులో ఈ కార్యక్రమంలో పాల్గొంటారు, అలాగే శ్రీ నరేంద్ర మోడీ, శ్రీ అరుణ్ జైట్లీ, డాక్టర్ మురళి మనోహర్ జోషి గార్లు ఢిల్లీలో పాల్గొంటారు. శ్రీమతి సుష్మా స్వరాజ్ గారు భోపాల్ (మధ్య ప్రదేశ్) లోను, శ్రీ ఎం. వెంకయ్య నాయుడు, శ్రీ గోపీనాథ్ ముండే గార్లు ముంబాయి లోను, శ్రీ నితిన్ గడ్కరి గారు నాగపూర్ లోను, శ్రీ అనంత్ కుమార్ గారు బెంగళూరులోనూ, శ్రీ థావర్ చంద్ గహ్లోట్ గారు ఇండోర్ లోను, శ్రీ ముఖ్తర్ అబ్బాస్ నక్వి గారు ఆగ్రా లోను, శ్రీ యశ్వంత్ సిన్హా గారు ఔరంగాబాదులోను, శ్రీ రవి శంకర్ ప్రసాద్, శ్రీ సుశీల్ కుమార్ మోడి, శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గార్లు పాట్నాలోను, శ్రీ అమిత్ షా గారు హర్యానాలోను, శ్రీ పురుషోత్తం భాయి రూపాలా గారు బీహారులోను, శ్రీ మురళీధర్ రావుగారు లక్నో లోను, శ్రీ రాజీవ్ ప్రతాప్ రూడి గారు పంజాబ్ లోను, శ్రీ ప్రకాష్ జావడేకర్ గారు హైదరాబాదు లోను, శ్రీ పియూష్ గోయల్ గారు బెంగలూరు లోను, శ్రీ వినయ్ ఖతియార్ కాన్పూర్ లోను, శ్రీ ఎస్.ఎస్ అహ్లువాలియా గారు అస్సాం లోను, శ్రీ బల్బీర్ పుంజ్ గారు మీరట్ లోను, శ్రీ చందన్ మిత్ర గారు ఒడిస్సా లోను, శ్రీ రూపెంద్ర యాదవ్ గారు జైపూర్ లోను, శ్రీ నిర్మలా సీతారామన్ గారు తమిళ నాడులోను, శ్రీమతి స్మృతి ఇరాని గారు పశ్చిమ బెంగాలు లోను, శ్రీమతి మీనాక్షి లేఖి గారు కేరళలోను, శ్రీ కల్రాజ్ మిశ్రా గారు గాజియాబాదులోను, కెప్టన్ అభిమన్యు గారు పుడుచేర్రి లోను, శ్రీ శ్యాం జాజు గారు అండమాన్-నికోబార్ లోను, శ్రీమతి సరోజ్ పాండే గారు రాయపూర్ లోను, శ్రీ అనురాగ్ థాకూర్ గారు జమ్మూ లోను, శ్రీ ఓం ప్రకాష్ ధన్కాడ్ గారు చండీగడ్ లోను, శ్రీమతి పూనం మహాజన్ గారు ముంబాయి లోను, శ్రీ లక్ష్మీకాంత్

వజ్పాయీ గారు వారణాసి లోను, శ్రీ కె. లక్ష్మన్ గారు కర్నాటక లోను, శ్రీ హుకుం దేవ్ యాదవ్ గారు హర్యానాలోను, శ్రీ సిద్ధార్ధ్ నాథ్ సింగ్ గారు అలహాబాదు లోను, శ్రీ శ్రీకాంత్ శర్మ గారు మథుర లోను, శ్రీ సరయు రాయ్ గారు రాంచి లోను, శ్రీ విజయ్ పాల్ తోమార్ గారు మురాదాబాదు లోను ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

దీనికి తోడు, పార్టీ సీనియర్ నాయకులు దేశంలో పలు చోట్ల జరిపే కార్యక్రమాలలో కూడా పాల్గొంటారు.

**(ఇంజినీర్ అరుణ్ కుమార్ జైన్)**

*ఆఫీసు సెక్రటరి*